

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 29 సెప్టెంబర్ 2024







## ఎంజెపి బాలుర పాఠశాల వసతి గృహమునీ...

# అకస్మిత తనిఖీలు చేసిన ఎమ్మెల్యే







నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని జూకల్ గ్రామ శివారులో గల ఎం జె పి టి డబ్ల్యూ సి డబ్ల్యూ ఆర్ బాలుర పాఠశాల మరియు వసతి గృహాన్ని శనివారం ఆకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాఠశాలలో మొత్తం తిరిగి భోజన సౌకర్యం ఎలా ఉంది మరియు ఉండడానికి సౌకర్యం ఎలా ఉంది అన్ని ఎమ్మెల్యే విద్యార్థులను అడగడం జరిగింది అయితే విద్యార్థులు తాగడానికి నీరు వచ్చే మిని వాటర్ ప్యూరిఫైయర్ పడయ్యింది అనగానే ఎమ్మెల్యే సంజీవరెడ్డి దాన్ని మరమ్మత్తులు చేయిస్తానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు తరువాత విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది బృందం మరియు నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్ రమేష్ చౌహాన్ కౌన్సిలర్ లు వివేకానంద రామకృష్ణ రాజేష్ సయ్యద్ శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఈసారైనా...

## దళితుల దరి చేరెనా బతుకమ్మ...?

**: డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**



గజ్వేల్ మేజర్ న్యూస్:-పౌర హక్కుల దినం రోజు బతుకమ్మ ఆడని గ్రామాలలో బతుకమ్మ ఆడే విధంగా అవగాహన కల్పించేలా అధికారులు ఆదేశాలు ఇవ్వాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి విజ్ఞప్తి చేశారు. డి బిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి ఎస్కే అబ్దుల్ రహమాన్ కు వినతి అందజేసిన సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారస్ ప్రకారం ప్రతినెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం జరిపి ప్రతి పౌరునికి తమ తమ హక్కులు సమానత్వాన్ని తెలియజేస్తూ మనుషులందరూ సమానమని మూఢనమ్మకాలతోపాటు అంటరానితనాన్ని నిర్మూలించడానికి మనుషుల మధ్య పరస్పర గౌరవం ,ఐక్యత ఉండాలని సూచించి పౌర హక్కుల దినోత్సవం జరపాలని సూచించారన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న మహిళలు , ఇంజనీర్లు హిమాలయ పర్వతాన్ని సైతం అధిరోహిస్తున్నారని కానీ పక్కనే ఉన్న తోటి మహిళలతో బతుకమ్మ ఆడలేక అవమాన పడుతున్న పరిస్థితి ఉందని తెలిపారు, అందులో భాగంగా ఈనెల జరిగే పౌర హక్కుల దినోత్సవాన్ని బతుకమ్మ ఆడని గ్రామాలైన గజ్వేల్ మండలంలోని అమ్మదిపూర్ ,ప్రజ్ఞాపూర్ మక్తమాసాన్పల్లి రాయపోల్ మండల్ లోని లింగారెడ్డిపల్లి, మంతూర్ దౌల్తాబాద్ మండలంలోని తిరుమలపూర్ ,మిరుదొడ్డి మండలంలోని ఆల్వాల్ ,మల్లుపల్లి భూంపల్లి ,అక్బర్ పేట మండలంలోని మోతే , మర్కుక్ మండలంలోని శివారు వెంకటాపూర్ లలో బతుకమ్మ ఆడే విధంగా పౌర హక్కుల దినోత్సవం రోజు అవగాహన కల్పించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# 10న సద్దుల బతుకమ్మ, 12న దసరా పండుగ

**పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయం**
**ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య పండుగలు నిర్వహించుకోవాలి.ఎమ్మెల్యే**



పటాన్ చెరు మేజర్ న్యూస్. : డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను అక్టోబర్ 10 వ తేదీన, దసరా పండుగను అక్టోబర్ 12వ తేదీన నిర్వహించుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. శనివారం ఉదయం పటాన్ చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో పండుగ తేదీలపై సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సద్దుల బతుకమ్మను అక్టోబర్ 10వ తేదీన మతాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై నిర్వహించుకోవాలని తెలిపారు.

వివరాలు 3లో

## రాజి మార్గమే...

# రాజా మార్గం..!

- కేసుల్లో ఇరికి కోర్టు, పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదు జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద అన్నారు.
- జాతీయ లోక్ అదాలత్ లో పెద్దఎత్తున కేసులు పరిష్కారం అయ్యాయి.




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెదక్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద ప్రసంగించారు.ద్వేష భావాలను తగ్గించుకొని కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి గారు అన్నారు. ఈరోజు జరిగిన లోకదాలతో 3034 కేసులు రాజీ కుదర్చడం జరిగిందని ఇందుకుగాను 76, లక్షల 13 వేల రూపాయలు రికవరీ చేయడం జరిగిందని తెలిపారు.అంతకుముందు కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి లక్ష్మీ శారద సీనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్ జితేందర్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్చంద్ తో పాటు కోర్టు సిబ్బంది న్యాయవాదులు స్వచ్ఛహి సేవా కార్యక్రమంలో భాగంగా కోర్టు ఆవరణలో పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించి వ్యాధుల నివారణ కృషి చేయాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్, న్యాయవాదులు, పోలీస్, కక్షిదారులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులకు తీర్మానాలు



కీసర,మేజర్ న్యూస్:దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అవసరమైన నిధులను కేటాయిస్తున్నట్లు చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ తెలియజేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షత సాదారణ సమావేశం జరిగింది. సమావేశంలో చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... దమ్మాయిగూడ ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ప్రభుత పాఠశాలల వద్ద ఇంకుడు గుంతల ఏర్పాటు చేయుటకు రెండు లక్షలు, పార్కు ఫెన్సింగ్ వేయుటకు మూడు లక్షలు, హెచ్.ఏ.సి.ఏ సంస్థ నుండి పారిశుద్ధ సామాగ్రి కొనుగోలు చేయుటకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 457000/-, పారిశుద్ధ సిబ్బందికి సబ్బులు, నూనే మరియు బెల్లం,యాప్రాను గ్లౌసులు ఇచ్చుటకు ఆరు నెలలకు గాను రూ 5లక్షలు, ట్రాక్టర్లు, ఆటోలు తొమ్మిది నెలకు గాను రిపేరు నిమితము మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 4లక్షలు, దమ్మాయిగూడ పోచమ్మ గుడికి వెళ్ళు దారి సిసి రోడ్డు వేయుటకు 35లక్షలు, దమ్మాయిగూడ ప్రగతి నగర్ నుండి ఐ కామ్ కంపేని -నాగారం మెయిన్ రోడ్డు వరకు బి.టి రోడ్డు వేయుటకు నలభై లక్షలతో పలు మొత్తంగా అభివృద్ధి పనులు చేయుటకు 93లక్షల 57వేలతో మున్సిపల్ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు పలు తీర్మానాలు చేయడం జరిగింగిందని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి, డిప్యూటీ ఇ.ఇ చిరంజీవులు, మేనేజర్ ఎ.వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగయిపల్లి సుజాత, కొత్త హేమలత, మంగల్ పురి వెంకటేష్, కొత్తసురేఖ, వరగంటి వెంకటేష్, సంపన్ బోల్ స్వప్న, గోగుల సరిత, ముప్ప శ్రీలత, పాండాల అనురాధ, వసుపతి రమేష్ గౌడ్, మాదిరెడ్డి నరసింహారెడ్డి, రామారం శ్రీహరి గౌడ్,కో ఆప్షన్ సభ్యులు,వడియాల రజిని,వహిదా బేగం ,సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖో– ఖో గేమ్‌లో ప్రథమ బహుమతి సాధించిన మోత్కూర్ ఉన్నత పాఠశాల బాలికలు



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): కులకచ్చర్ల మండలం బండ వీల్కిచర్ల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన ఖో – ఖో జోనల్ గేమ్స్ అండర్ 14 బాలికల విభాగంలోదోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూరు బాలికలు మొదటి బహుమతిని సాధించారు. వీరు నాలుగు టీములపై పోరాడి చివరి సమయంలో మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ఈ నలుగురు అమ్మాయిలు జిల్లా స్థాయి గేమ్స్ కి ఎన్నికయ్యారు. ఎన్నికైన అమ్మాయిల పేర్లు పి.ప్రసన్న, డి. అర్చన,ఎస్. గౌతమి ఎం. పావని. ఈ గెలుపుకు కారణమైన , మాకు సహకరించిన మా పాఠశాల బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వర్ వారి ఉపాధ్యాయ బృందం బాలికలకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.రాష్ట్రస్థాయి గేమ్స్‌కి ఎన్నిక కావాలని సూచించారు.

# ఆర్ఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి




భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న ఆర్ఎస్‌యు నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 23):
రెవల్యూషనరీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భీమారాజు ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. శనివారం కొడంగల్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా, వీబీఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా భీమారాజు మాట్లాడుతూ నిరంతర పోరాట స్ఫూర్తి, స్వాతంత్ర్య సమరానికి, విప్లవాత్మక మార్పుకు చిహ్నం భగత్‌సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యు నాయకులు బందెప్ప, రవి, ఆంజనేయులు, మహేశ్, రాజు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీస్‌లను సద్వినియోగం చేసుకోండి

- రంగారెడ్డి రీజియన్ ఏటీఎం రవీందర్



పరిగి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, చేవెళ్ల, తాండూర్, పరిగి, కొడంగల్, ప్రాంతాలలోని వ్యాపారస్తులు, చిరు వ్యాపారులు వినియోగదారులు టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీసులు సద్వినియో గం చేసుకోవాలని రంగారెడ్డి రీజియన్ ఏటీఎం రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో మండల నుండి గ్రామాలకు విస్తరించినట్లు పేర్కోన్నారు. ఈ సర్వీస్ ద్వారా మీ యొక్క వస్తువులు (పార్సెల్స్) చాలా వేగంగా, భద్రంగా, మీకు చేరువగా చాలా తక్కువ ఖర్చుతో అందజేస్తామని తెలియజేశారు. మరింత సమాచారం కోసం వికారాబాద్ జిల్లాలోని మార్కెటింగ్ లీడర్స్ మరియు కౌంటర్ ఏజెంట్స్ ని సంప్రదించాలని కోరారు.

వికారాబాద్ డిపో ఇంచార్జ్
వసంత్ గౌడ్ (9154298740)

**వికారాబాద్ డిపో పరిధిలోని కౌంటర్లు మరియు ఫోన్ నంబర్స్:**
వికారాబాద్ - 9100670080
చేవెళ్ల - 9177567300
శంకరపల్లి - 9133677980
తొరమామిడి - 91609994758
తాండూర్ డిపో ఇంచార్జ్ చంద్రయ్య (9154298739)

**తాండూర్ డిపో పరిధిలోని కౌంటర్ వివరాలు:**
తాండూర్ - 8247779187
కొడంగల్ - 9441305836
సెడం (కర్నాటక రాష్ట్రం)- 9972043624
బంటారం - 9177714739
కోటపల్లి - 8179230999
కోహీర్ - 9959106266
కుంచారం (ఖ)- 9742247252
పరిగి డిపో ఇంచార్జ్ విశ్వనాధ్ గౌడ్ (9154298738)

**పరిగి డిపో పరిధిలోని కౌంటర్ వివరాలు**
పరిగి - 9162513332
గడిసింగపూర్ - 6360095032
తుంకిమెట్ల - 7993078408
బొంరాస్ పేట్ - 9493081607




దాదాపూర్ - 6303000638
కుల్కచర్ల - 6304565388
దేశాయిపల్లి - 9494883889
మన్నెగూడ - 9666857587
దోమ - 9948415601,
మొయినాబాద్ - 9100101165
గుర్మిట్కాల్ (కర్ణాటక రాష్ట్రం) - 9886227343
యాద్గిర్ (కర్ణాటక రాష్ట్రం) - 7204931246
గుల్బర్గా (కలబురగి -కర్ణాటక రాష్ట్రం) - 7019782937

రంగారెడ్డి రీజియన్ పరిధిలో ఆర్టీసీ లాజిస్టిక్ ఏజెంట్‌గా పనిచేయడానికి ఆసక్తి ఉన్నవారు రంగారెడ్డి రీజియన్ ఏజెంట్ డెవలప్మెంట్ ఇంచార్జ్ భానుప్రసాద్ - 9154298733ని సంప్రదించాలని సూచించారు. ఇవే సర్వీసులు కాకుండా త్వరలో హోమ్ డెలివరీ మరియు పిక్ అప్ సర్వీసులు కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

# జుంటుపల్లి రామస్వామి సేవలో డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామ దట్టమైన అడవి ప్రాంతంలో ఎత్తైన కొండలు పక్కనే గలగలపారే సెలయేర్లు అటు పక్కన జుంటుపల్లి, ప్రాజెక్ట్ అహ్లాదకరమైన పచ్చని పకృతి పంట పొలాలు ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన శ్రీసీతారామ చంద్ర స్వామి దేవాలయంలో అన్నదానం తాండూరు మాజీ ఎంపీపీ అనిత డిసిసిబి వైస్ రవీందర్ గౌడ్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...
ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు, అనంతరం ఆలయ ప్రధానార్చకులు వదిరాజ్ జోషి, వేదమంత్రోచ్చారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేసిన అనంతరం అలయ చైర్మన్ హన్మంత్ రావు అన్నదానం నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ సంగెం కలాన్ రవీందర్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు.

ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కిషన్ రావు, జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,కోస్గి వెంకటేష్, భీములు, నారాయణరెడ్డి ప్రకాష్ గౌడ్ భక్తులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లిలో రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుకు సర్వే

### సర్వేను పరిశీలించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 28): వినియోగదారులను సౌర విద్యుత్ వినియోగం వైపు ప్రోత్సహించి, మాములు కరెంట్ వినియోగాన్ని తగ్గించి విద్యుత్ భారం నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. శనివారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు అనిల్, ఆనంద్, సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్ సర్వే గురించి అధికారులతో అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 153 కుటుంబాలను సర్వే చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ సంజీ వరెడ్డి, ఏడీఈ నవీన్‌కుమార్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు : ఆకుల సతీష్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నందు సర్వే నెంబర్ 58 నుండి 226 వరకు వక్ఫ్ బోర్డు ఉత్తర్వులు అంటూ దాదాపు 168 ప్రతి సర్వే నెంబర్లలో 41 గుంటల చొప్పున నిషేధిత జాబితాలో పెట్టడం చట్ట విరుద్ధమంటూ, వక్ఫ్ బోర్డు గెజిట్ నోటిఫికేషన్ లేకుండా, మొత్తం సర్వే నెంబర్లు ఎన్ని? వాటి విస్తీర్ణం ఎంత? కనీసం రెవెన్యూ అధికారుల నుండి సరైన సమాచారం లేకుండా వక్ఫ్ బోర్డ్, రిజిస్టర్ వచ్చిన ఉత్తర్వులంటూ 172 ఎకరాల నందు అమ్మకాలు/ కొనుగోలు నిషేధించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆకుల సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం తక్షణమే నిషేధిత జాబితాలోని దాదాపు 168 సర్వే నెంబర్లలోని ప్రవేటు భూములను నిషేధిత జాబితాలో నుంచి తొలగించాలని ఎస్ ఆర్ ఓ కుత్బుల్లాపూర్ సురేందర్ ను కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. అలాగే కుత్బుల్లాపూర్ డిప్యూటీ ఎమ్మార్వోకు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండల్ పరిధిలో వక్ఫ్ బోర్డ్ ఉత్తర్వులు ప్రకారం ఆఫీస్ ఆఫ్ ది కమిషనర్ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ తెలంగాణ, ఇతరుల ప్రకారం స్థానిక కుత్బుల్లాపూర్ ఎస్ ఆర్ ఓ సర్వే నెంబర్ 58 నుంచి 226 వరకు ప్రతి సర్వే నెంబర్లు 41 గుంటలు చొప్పున నిషేదిత జాబితాలో పెట్టడం వల్ల ఈరోజు 168 సర్వే నెంబర్లలో ఎలాంటి రిజిస్ట్రేషన్లు కాకుండా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అంతేకాకుండా వక్ఫ్ బోర్డు ఉత్తర్వుల ప్రకారం వారికి 5.14 ఎకరాలు మాత్రమే కనిపిస్తుందని, అంతేకాకుండా రెవెన్యూ రికార్డుల ప్రకారం కుత్బుల్లాపూర్ మండలంలో 34 ప్రదేశాల్లో 41 ఎకరాలు ఉన్నట్టుగా స్పష్టమవుతుందన్నారు. వక్ఫ్ బోర్డు ఉత్తర్వులు ప్రకారం ఏ సర్వే నెంబర్లలో ఎంతెంత భూమి వారికి ఉన్నదో స్పష్టంగా పేర్కొనకపోవడం, అదే విధంగా రెవెన్యూ అధికారులు వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఎన్ని సర్వే నెంబర్లు నందు వారికి ఎంత విస్తీర్ణంలో భూమి ఉన్నదో స్పష్టంగా పేర్కొంనలేదన్నారు. ఇప్పటి వరకు ఎస్ ఆర్ వో కి ఇవ్వకపోవడం వల్ల మరియు ఎస్ ఆర్ ఓ పైన నుంచి ఐజి రిజిస్టర్ నుంచి వచ్చిన ఉత్తర్వుల ప్రకారం సర్వేనెంబర్ 58 నుంచి మొదలుకొని సర్వే నెంబర్ 26 వరకు ప్రతి సర్వే నెంబర్ నందు (168) 41 గుంటలు నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల ఆ భూముల నందు నిర్మించబడి ఉన్న భవనాలకి, ఖాళీ ప్రదేశాలకి నిర్మాణంలో ఉన్న వాటికి అమ్మకాలు, కొనుగో లు, నిర్మాణ అనుమతులు వంటి అంశాలపై ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నా రు. అంతేకాకుండా సర్వే నెంబర్ 58 నుంచి 226 మధ్యలో కొన్ని సర్వే నెంబర్ల విస్తీర్ణం 41 గుంటల కన్నా తక్కువ ఉన్నా కూడా 41 నిషేధిత జాబితాలో పెట్టడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు.

సూర్య
ఆదివారం
29 సెప్టెంబర్ 2024

# పేటిఎం దొంగలు హల్ చల్

## స్థానికులు నిందితులను పోలీసులకు అప్పగింత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామికవాడలోని కూరగాయల మార్కెట్ లో వ్యాపారం చేస్తున్న సుదాం చంద్రదాస్ తన వ్యాపార అవసరాల నిమిత్తం లోన్ తీసుకున్నాడు. భార్గవ్ అనే యువకుడు పేటిఎం వెరిఫికేషన్ కోసం ఈనెల 26 వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు సుదాం చంద్రదాస్ దుకాణానికి వచ్చి వెరిఫికేషన్ పేరుతో ఒక రూపాయి దుకాణదారుడు పేటిఎం నుండి బదిలీ చేశాడు.నాలుగు గంటల ఇరవై ఒక్క నిమిషానికి రూ16,961.15 పదారు వేల తొమ్మిది వందల అరవై ఒక రూపాయి కట్ అవడం తో బాధితుడు పేటిఎం వారికి పిర్యాదు చేశారు.పేటిఎం టీం లీడర్ శ్రీకాంత్, భార్గవ్,మరో వ్యక్తి లక్ష్మణ్ తో కలిసి మార్కెట్ కు రాగ మార్కెట్ లోని కూరగాయల వ్యాపారులు వారిపై దాడికి యత్నించగా భార్గవ్ నేనే అట్టి డబ్బులు ట్రాన్స్ఫర్ చేశానని ఒప్పుకోవడం తో స్థానికులు పోలీసులకు అప్పగించారు.

# ఏడుపాయల దుర్గాభవాని మాత

## దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



పాపన్నపేట మేజర్ న్యూస్: ఏడుపాయల వన దుర్గ భవాని మాతను ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ,కమిషన్ సభ్యులు ఏడుపాయల దుర్గాభవాని మాత దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు. అంతకుముందు ఆలయ పూజారులు పూర్ణకుంభం తో, పూలమాలవేసి ,శాలువాతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ తోపాటు సభ్యులు రాంబాబు నాయక్ , లక్ష్మీనారాయణ ,శంకర్ ఆలయ ఈవో చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు హెల్త్ క్యాంప్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : స్వచ్ఛత హి సేవ -2024 లో భాగంగా ఘనపూర్ వార్డు కార్యలయం నందు అనగా 28.09.2024 నాడు పారిశుద్ధ్య సిబ్బంది అందరికి హెల్త్ క్యాంప్ నిర్వహిచడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాటి, ఘనపూర్, కర్దానుర్, ముత్తంగి, పోచారం గ్రామాలకు చెందిన పారిశుద్ధ్య సిబ్బంది అందరూ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో తెల్లాపూర్ మునిసిపల్ కమీషనర్ ఎం సంగారెడ్డి పంచాయతీ కార్యదర్శి రాజలింగం గారు,వార్డు అధికారులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

## బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం




రామచంద్రాపురం మేజర్ న్యూస్ : సాయి నగర్ కాలనీలో షాహిద్ "భగత్ సింగ్" గారి జయంతి సందర్భంగా ఆ మహానీయుడికి పూలమాల వేసి నివాళులర్పించిన బిజెపి సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీబాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం వారు మాట్లాడుతూ...రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యువ కిశోరం,భరతమాత స్వేచ్ఛ కోసం ఉరికంబాన్ని ఆనందంగా ముద్దాడిన వీరతేజం,ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ భారతీయుల గుండెల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన సింహనినాదం, "నన్ను చంపగలరు కానీ నా ఆలోచనలను చంపలేరు" అంటూ ఆంగ్లేయుల గుండెల్లో భయాన్ని పుట్టించిన విప్లవ కెరటం షహీద్ భగత్ సింగ్ గారి జయంతి సందర్భంగా ఆ త్యాగధనుడికి నమస్సుమాంజలులు. ఈ కార్యక్రమంలో సంతోష్ ,యాదగిరి , మల్లేష్ ప్రవీణ్, కుమార్, తదితరులు జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా వీడ్కోలు సమావేశం




సంగారెడ్డి మేజర్ న్యూస్ : జరిగిన కాలాన్ని, జరుగబోయే కాలాన్ని గుర్తు చేసుకుంటూ, బదీలిపై వెల్లిన యూపిఎస్ పాఠశాల ప్రాధానోపాధ్యాయులు బి. మారుతి కి పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, మాజీ విద్య కమిటి చైర్మన్ విజయ కుమార్ లు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం జహీరాబాద్ మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో బదిలీపై వెల్లిన ప్రాధానోపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాజీ పిఎసిఎస్ చైర్మన్ జయరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అలక్స్ జెండార్, అంగన్వాడీ టీచర్లు మాణెమ్మ, మల్లమ్మ, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల టీచర్లు సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రాధానోపాధ్యాయులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# 10న సద్దుల బతుకమ్మ, 12న దసరా పండుగ





దసరా పండుగను అక్టోబర్ 12వ తేదీ సాయంత్రం 05:00 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ద్వజారోహన నిర్వహించి, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శమీ చెట్టుకు పూజలు నిర్వహించాలని నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో రావణాసురుడి దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీలు జైపాల్, మాణిక్యం, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, ప్రకాష్ రావు, ప్రతాప్ గౌడ్, పట్టణ పుర ప్రముఖులు, పురోహితులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు నాణ్యమైన గుణాత్మక విద్య నేర్చుకుని ఉన్నత శిఖరాల చేరుకోవాలి

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు: మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం
ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
మెదక్ తెలంగాణ సోషల్ వెల్ఫే రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : నేటి బాలలే రేపటి పౌరులు నాణ్యమైన గుణాత్మక విద్య నేర్చుకుని ఉన్నత శిఖరాల చేరుకోవాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య విద్యార్థినులకు సూచించారు. శనివారం ఎస్సీ ఎస్టీ కమిషన్ మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక





విద్యఅందుతుందని విద్యార్థులు సామర్థ్యాలను మెరుగుపరుచుకుని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయిసమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై రెగ్యులర్ గా చెక్ అప్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్,లక్ష్మీనారాయణ, శంకర్ , అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,అదికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ప్రతి మనిషికి మత స్వాతంత్ర్య హక్కు కల్పించింది

**– తాహసిల్దార్ నరేష్**



రేగోడు సూర్య– మేజర్ న్యూస్: చట్టం ప్రతి మనిషికి మత స్వాతంత్ర్య హక్కు కల్పించిందని తహసిల్దార్ నరేష్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన రేగోడు లో పౌర హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి మనిషికి స్వాతంత్ర్య హక్కు, వాక్స్వాతుర్యం హక్కు, ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్లే హక్కు, ఏ మనిషి అయినా చర్చి, మసీదు, ఆలయాల్లోకి వెళ్లే హక్కు ఉందని అన్నారు. ఎవరైనా ఒక మతం గురించి కానీ వ్యక్తుల గురించి గానీ కించపరచవద్దని అలా ఎవరైనా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండు గ్లాసుల పద్ధతిని విడన్నాడాలని అంటరానితనం నేరమని అన్నారు. అవగాహన సదస్సులో కొంతమంది వృద్ధులు మా పిల్లలు మాకు పోషించడం లేదు అని తహసిల్దార్ కు చెప్పడం జరిగింది. ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను తమ పిల్లలు పోషించకుండా వదిలేస్తే వృద్ధులు తమ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేస్తే సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని వృద్ధులకు తహసిల్దార్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారావమ్మ, ఏఎస్ఐ మల్లయ్య, గిర్ధవార్ ఫెరోజ్, కార్యదర్శి అరుణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 6వ వార్డులో సీసీ రోడ్డు పనులకు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని 6 వ వార్డులో శనివారం కౌన్సిలర్ జ్యోతి రవీంద్ర గుప్తా ఆధ్వర్యంలో మారుతి నగర్ సిసి రోడ్ పనులను ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి, పాల్గొని కొబ్బరికాయ కొట్టి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపాలిటీకి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కృషితోనే ఒక కోటి 50 లక్షల రూపాయలు ఎస్ డి ఎఫ్ నిధుల నుండి పలు వార్డులకు మంజూరైనట్లు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ప్రతి వార్డులో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని ఆమె పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్, మున్సిపల్ మేనేజర్ రఘువర్ధన్, కౌన్సిలర్లు భగవాన్ రెడ్డి, రాజు నాయకులు కుమ్మరి రఘుపతి, అనిల్ కుమార్, ఉమర్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# అవయవదానం చేసి మరణించిన మహిళ కుటుంబానికి ఆర్థిక సహాయం



పటాన్ చెరు మేజర్ న్యూస్ బీ గత 19 వ తేదీన డ్యూటీ నిమిత్తం బయలుదేరి ప్రమాదానికి గురై బ్రేయిన్ డెడ్ అయ్యి మరణించిన ఇస్నాపూర్ ఇందిరమ్మ కాలనీకి చెందిన కుమ్మరి అనిత కుటుంబాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ పరామర్శించి పదివేల రుపాయల ఆర్థిక సహాయాన్ని అందిచారు తాను చనిపోతు మరో 8 మందికి అవయవ దానం చేసి వారికి పునర్జన్మను ప్రసాదించిందని వారు నిరుపేదలైనప్పటికి గొప్పమనస్సు చాటుకున్నారని దాతలు ముందుకొచ్చి వారిని ఆదుకోవాలని మెట్టుశ్రీధర్ అభిప్రాయపడటం జరిగింది అవయవదానాల విషయంలో ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తే ఆపదలో ఉన్నవారిని కాపాడుకోవచ్చని తెలిపారు మరియు డ్యూటి నిమిత్తం బయలుదేరి మరణించడం వల్ల కంపెనీ తరపున పరిహారం అందించేవిధంగా కృషిచేయాలని జిల్లా లేబర్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళి వినతిపత్రం అందించినట్టు మెట్టుశ్రీధర్ తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో దప్పు అరవింద్ కాంటా రాములు శ్రీకాంత్ అనిల్ శ్రీనివాస్ చరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన స్కూల్ భవనాన్ని పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్




రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 5వ బ్లాక్ పోచమ్మ తల్లి దేవాలయం పక్కన ఉన్న ఎంపిపిఎస్ స్కూల్ నూతనంగా 1.23 కోట్ల నిధులతో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా స్కూల్ కొరకు నిర్మించిన భవనాన్ని సోమవారం అనగా 30-09-2024 నాడు ప్రారంభోత్సవం జరగనున్న సందర్భంగా స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనగేష్ స్థానిక ఎంఈఓ రాథోడ్,జిహెచ్ఎంసి ఎఎంఓహెచ్ విజయ్ మోహన్,పంచాయత్ రాజ్ డీఈ సురేష్ కలిసి ఏర్పాట్లను పరిశీలించి,ప్రారభోత్సవానికి ముస్తాబు గురించి చేర్చించి,పర్యటించడం జరిగింది.వారితో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి,జిహెచ్ఎంసి ఎస్ఎస్ పవన్,మల్లికార్జున్,పీటర్,ఎల్వర్తి మల్లేష్,బంటు నర్సింహా,రఫీ,అక్బర్,శోభా,శ్రీను,సుమన్,అనిల్ తదితరులు.



# పట్టణంలో నేడు ఉచిత మెగా మెడికల్ క్యాంపు

పటాన్ చెరు మేజర్ న్యూస్ : నేడు పట్టణంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మంజీరా విజ్ఞాన కేంద్రం, అమేధా హాస్పిటల్స్ నిర్వాహకులు అర్జున్, బాసిత్,డాక్టర్ రాజేంద్ర, రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అమేధా హాస్పిటల్స్ సౌజన్యంతో మంజీర విజ్ఞాన కేంద్రం, సిఐటియు నిర్వహణలో శ్రామిక్ భవన్ లో ఉచిత మెగా వైద్య శిబిరం ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో 10 రకాల జబ్బులతో పాటు వివిధ రకాల టెస్టులు, అవసరమైన వారికి ఉచితంగా మందులు సైతం అందజేయున్నట్లు తెలిపారు. ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపుకు సీఐ ప్రవీణ్ రెడ్డి, అమేధ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు వస్తున్నట్లు పటాన్ చెరు పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం

- సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి
- మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత

**గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా**




గజ్వేల్ మేజర్ న్యూస్ :-విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం సోషల్ మీడియా పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లోని సెంట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల పై అవగాహన ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని, డ్రగ్స్ , ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని , పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు, కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. నూతన చట్టాలతో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని ,నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందని,బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు,పిల్లలు ఎవరితోనైనా హింసకు ఎవరైనా హేళనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు .లేనిపక్షంలో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందని ,పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో, బయట కానీ ఎదుర్కొన్న వెంటనే షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సుష్మ, అధ్యాపకులు,గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ రామచంద్రారెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ డివిజన్ ప్రముఖ బాల్రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా భారతీయ కిసాన్ సంగ్ గజ్వేల్ డివిజన్ ప్రముఖ గా పాలడుగు బాల్రెడ్డి నీ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి జశ్వంత్ రెడ్డి చంద్ర గౌడ్ లు నియమించారు సిద్దిపేటలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో గజ్వేల్ డివిజన్ ప్రముఖ బాల్రెడ్డిని ఏకగ్రీవంగా అనుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిసాన్ సంఘ్ రైతులకు ఎక్కడ ఆపద వచ్చిన వారి వెంటే ఉంటారని వాళ్ళ పేర్కొన్నారు కిసాన్ సాంగ్ రైతులకు ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి పోరాడి వారికి న్యాయం చేకూరేలా కృషి చేస్తుందని వారు తెలిపారు ప్రముఖ ఎన్నుకున్న బాల్రెడ్డి జిల్లా అధ్యక్షులకు కార్యదర్శిలకు వివిధ ప్రముఖులకు పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ప్రభుత్వం గూడ మహేందర్ రెడ్డి ప్రచార ప్రముఖ రాజేశం విద్యుత్ ప్రముఖ దుర్గా రెడ్డి వారి కల్పన ప్రముఖ శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ ప్రముఖ తిరుపతి రెడ్డి హుస్నాబాద్ డివిజన్ ప్రముఖ్ వేణు న్యాయ ప్రము ఖు శ్రీనివాస్ బడే కోల్ నరసింహులు శ్రీవాస్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక సంఘం అధ్యక్షులుగా బాల బ్రహ్మాచారి



కొండపాక మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘ జిల్లా అధ్యక్షులుగా కొండపాక మండల తిమ్మారెడ్డిపల్లె గ్రామానికి చెందిన బూర్వోజు బాల బ్రహ్మం రెండవసారి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు రాష్ట్ర అధ్యక్షులు రామడుగు నరసింహాచారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని వారిచే ప్రమాణ స్వీకార మహెూత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ అర్చక పురోహితులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వారికి పింఛన్లు ప్రభుత్వపరంగా వచ్చేలాంటి రాయితీలైన విశ్వబ్రాహ్మణ అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని వారు కోరారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కారంపూడి కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు దేవాలయాలలో అర్చకుడిగా నియమించాలని వారు కోరారు అనంతరము నూతన కార్యవర్గాన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయులు కొత్తపల్లి బ్రహ్మాచారి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కృష్ణ చారి వేద పాఠశాల గురువు బాలశంకర శాస్త్రి రాజశేఖర్ శాస్త్రి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తిరుమల చారి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సద్గుణ చారి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ చారి ఉపాధ్యక్షుడు విష్ణు చారి బ్రహ్మాచారి దయాకర్ చారి వెంకటేశం చారి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు

# ఏడుపాయల దుర్గాభవాని మాత దేవాలయం

**దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్**



మెదక్ మెదక్ న్యూస్ ప్రతినిధి. : ఏడుపాయల దుర్గాభవాని మాత దేవాలయం. దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య సభ్యులు శనివారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ,కమిషన్ సభ్యులు ఏడుపాయల దుర్గాభవాని మాత దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు. అంతకుముందు ఆలయ పూజారులు పూర్ణకుంభం తో, పూలమాలవేసి ,శాలువాతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ తోపాటు సభ్యులు రాంబాబు నాయక్ , లక్ష్మీనారాయణ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

**-జక్కాపూర్ స్కూలుకు జిరాక్స్ మిషన్ అందజేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి**



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి మంచి పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. లక్ష విలువగల జిరాక్స్ మిషన్ ను ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అందించారు. అనంతరం పాఠశాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిరాక్స్ యంత్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. జక్కాపూర్ గ్రామం తో తనకు అనుబంధం ఉందని చిన్ననాటి రోజులను గుర్తు చేశారు. విద్యార్థులు మంచి భవిష్యత్తు నిర్మాణం చేసుకోవడంలో పాఠశాల స్థాయి ప్రత్యేక పాత్రను పోషిస్తుందన్నారు. బట్టి చదువులతో కాకుండా ప్రతి అంశాన్ని అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. భవిష్యత్తులో పాఠశాల కోసం తన వంతుగా సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షౌకత్ అలీ, మాజీ సర్పంచ్ పరుశరాములు, మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి, మాజీ సర్పంచ్ కోడి దేవేందర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మాట్ల లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ పల్లె కనకంబరం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్యాలయంలో స్వచ్ఛత సేవలో విద్యార్థులు

**మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి**



తూప్రాన్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం యందు స్వచ్ఛత ఈ సేవలో భాగంగా పాఠశాలల మరియు కళాశాలల విద్యార్థుల ప్రతిభను వెలికితీయుటకు గాను డ్రాయింగ్ కాంపిటీషన్ మరియు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, అన్ని పాఠశాల కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు,

# చట్టాన్ని గౌరవించాలి లేదంటే నేరస్థులమవుతాము

● దేశం, మతం అని ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలా..?

● మాజీ సీఎం జగన్ పై కేసు నమోదు చేయాలి

● టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు28) : శాసనాలు, చట్టాలను తయారు చేసే వారు ఆ చట్టాలను గౌరవించకపోతే నేరస్థులు అవుతారని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యమతస్థులు తిరుమలలోని వెంకటే శ్వర స్వామి దర్శనం కోసం వస్తే వారి నుండి డిక్లరేషన్‌పై సంతకం తీసుకునే ఆనవాయితీ ఉందన్నారు. మాజీ రాష్ట్రపతి అదబ్దుల్ కలాం, సోనియాగాంధీ వంటి వారు కూడా డిక్లరేషన్‌పై సంతకాలు చేసి ఆ భగవంతుడిని దర్శించుకున్నారనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అదికారంలో ఉన్నప్పుడు అలాంటి విషయాలను పక్కన పెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరించారిని మండి పడ్డారు. దేవుడి దర్శనం కావాలనుకున్నప్పుడు అక్కడి సాంప్రదాయాలు, పద్దతులను గౌరవించి పాటించాలని తెలపారు. కాని స్వామి వారి దర్శనానికి వస్తాను కాని డిక్లరేషన్‌పై సంతకాలు చేయడానికి సిద్దంగా లేనని జగన్ చేసిన వ్యాఖ్యలు సనాతన ధర్మాన్ని కించపరచడమేనని అన్నారు. దీనికి తోడు ఇదేం దేశం, ఇదేం మతం అని ఆయన సంబోదించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. హిందు మతం అన్ని మతాలను గౌరవిస్తుందని, అన్యమతాలను గౌరవించే సాంప్రదాయం ఉన్నందుకే నువ్వు ఈ దేశంలో ఉన్నావని హితవు పలికారు. మన దేశంలో ఉంటూ ఇదేం దేశం, ఇదే మతం అన్న మొదటి వ్యక్తి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

వైఎస్ జగన్ అని అన్నారు. వెంటనే అతని వ్యాఖ్యల పట్ల కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వైకానస ముని గోపాలకృష్ణుడికి గొప్ప భక్తుడని అన్నారు. అతని పేరుపైనే వైకానస ఆగమ శాస్త్రం ప్రకారం తిరుమలలో పూజలు జరుగుతా యన్నారు. అంతేకాని అప్పటి రాజుల కాలంలో పరపతి ఉన్న పెద్ద పెద్ద అళ్వార్‌లు, మునులు అలా కాదు పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం పూజలు చేయాలని ఎవ్వరిపై ఒత్తిడి తేలేదని గుర్తు చేశారు. జూదం, దొంగతనం, స్త్రీ సాంగత్యం, వేటాడటం, ఓర్వలేని తనం వంటి సప్త వ్యసనాలకు దూరంగా ఉన్న వారినే అర్చకులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమిస్తుందన్నారు.

టిటిడి విషయంలో బోర్డు మెంబరుగా ఉండాలన్నా అతనికి దైవం పట్ల ఎనలేని భక్తి, భావం కలిగి ఉండాలన్నారు. జగన్ సీఎం గా ఉన్న సమయంలో ఇలాంటి పద్దతుల ను లెక్కన పెట్టలేదని మండి పడ్డారు. టిటిడిలో దళితులకు అన్యాయం జరుగుతుందనడం శోచనీయమన్నారు. టిటిడి ఉన్నత స్థాయి ఉద్యోగులుగా జెఈవో, ఈవో, ఓఎస్డిగా దళితులు పనిచేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. అంటరాని తనం నిర్మూలనకు చంద్రబాబునాయుడు ఎనలేని కృషి చేశారన్నారు. జగన్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు.


# చట్టాన్ని గౌరవించాలి లేదంటే నేరస్థులమవుతాము


### దేశ స్వాతంత్ర ఉద్యమానికి వీరుడు షహీద్ భగత్ సింగ్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):బ్రిటిష్ గుండెల్లో వణుకు పుట్టించి, దేశ స్వతంత్ర ఉద్యమానికి వీరుడుగా షహీద్ భగత్ సింగ్ నిలిచాడని శ్రీరామ కాలనీ యువకులు అన్నారు. భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో దామోదర్ సచిన్ సోనీ, అప్పం కృష్ణ, సురేష్, నాగార్జున, శాంత్ కుమార్, వెంకటేష్, కిట్టు ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి, యువకులతో కలిసి భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించిన మొదటి విప్లవకారుడు భగత్ సింగ్ అని అన్నారు. 23 ఏళ్ల అతి చిన్న వయసు లోని దేశం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన వీరుడు భగత్ సింగ్ అని గుర్తు చేశారు. భగత్ సింగ్ మరణానంతరం వలస పాలనకు వ్యతిరేకంగా భారత




స్వతంత్ర పోరాటంలో జాతీయ హీరోగా నిలిచి షహీద్ భగత్ సింగ్ గా పేరుగాంచారన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ ను యువత ఆదర్శంగా తీసుకోని దేశ ధర్మం కోసం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోటి విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు శామిర్పేట్‌లో రాష్ట్రస్థాయి రెవెన్యూ సదస్సు

● రెవెన్యూ సదస్సుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

● అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః

రాష్ట్రస్థాయి రెవెన్యూ సదస్సుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి రెవెన్యూ సదస్సు నిర్వహణ ఏర్పాట్లను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు డి. విజయేందర్ రెడ్డి పరిశీలించి జిల్లా యంత్రాగానికి తగు సూచనలు, సలహాలు చేశారు. శామీర్ పేటలోని నల్సార్ యూనివర్సిటీలో ఆదివారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రెవెన్యూ సదస్సుకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టరు ఆదేశించారు. రాష్ట్రంలోని రెవెన్యూ అంశాల పై అన్ని జిల్లాల రెవెన్యూ సిబ్బందితో తహాసీల్లార్ల స్థాయి వరకు మంత్రి సమావేశము కానున్నారని అందుకు అవసరమైన ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆర్ ఐఈ లకు సూచంచిన విధంగా వారికి కేటాయించిన జిల్లా సిబ్బందిని దగ్గరుండి వారి హాజరు, సీటింగ్ ఏర్పాట్లను చూసుకోవాలన్నారు. ఏర్పాట్లలో ఏలాంట లోపాలు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అన్నారు.





# మున్సిపల్ కార్యాలయంలో సఫాయి కర్మచారి కార్యక్రమం



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః మణికొండ మున్సిపల్‌లోని స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో సఫాయి కర్మచారి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఎఈఈ. సంజయ్, టిపిఓ సంతోష్ సింగ్, ఈఈ. సంపత్, జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

● నిందితుడు నుంచి 176 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):జిల్లా మధ్య నిషేధ మరియు అబ్కారీ అధికారి కే. విజయభాస్కర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో శనివారం వికారాబాద్‌లోని రైల్వే హాస్పిటల్ పరిసర ప్రాంతంలో ఎండు గంజాయి అమ్ముతున్నారనే విశ్వసనీయమైన సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, మరియు ఎక్సైజ్ స్టేషన్ వికారాబాద్ బృందాలు దాడులు నిర్వహించారు.ఈ దాడులలో కర్ణాటక రాష్ట్రం వాడి తాలూకాకు చెందిన ఎండి. వజీద్ వ్యక్తి దగ్గర సోదాలు నిర్వహించగ 176 గ్రాముల ఎండు గంజాయి లభించింది.తదుపరి ఇట్టి వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సీఐ కే. శ్రీనివాస్, వికారాబాద్ సీఐ రాఘువీణ తెలిపారు.ఈ దాడులలో ఎస్సైలు బి.ప్రేమ్ కుమార్ రెడ్డి,బి. శ్రీనివాస్, సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి,హనుమంతు, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం: పట్టించుకోని అధికారులు


మిషన్ భగీరథ వాల్ నుంచి లీక్ అవుతున్న నీరు



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28)ః దోమ మండల కేంద్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. అసలే వర్షాకాలం, దానికి తోడు వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో పారిశుధ్యం పట్ల చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవు తున్నాయని పలువురు వాపోతున్నారు.నిత్యం మండల కేంద్రంలో అధికా రులు సంచరిస్తున్న ఈ సమస్యలు వారికి కనబడడం లేవా అంటూ పలువురు ప్రశ్నిస్తు న్నారు. దోమ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక భాగంలో మిషన్ భగీరథ నీటి గేట్ వాల్వ్ ఏర్పా టు చేయగా అక్కడ నీరు లీక్ అవుతూ కలుషితం అవుతున్న ఎవరూ పట్టించుకో వడం లేదని,దానికి తోడు పాఠశాల ప్రహారి గోడకి చెత్తాచెదారం వేస్తుండడంతో దోమల బెడద ఎక్కువై రోగాల భారిన పడుతున్నామని పలువురు వాపోతున్నారు కావున అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్, ఎస్పీ


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎస్పీ, అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28)ః

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, జిల్లా రవాణ శాఖ అధికారి వెంకట్ రెడ్డి, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా పోలీసు, రవాణ శాఖ అధికారులు పోస్టర్ విడుదల చేశారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవం కార్యక్రమాల జాబితా, సీనియర్ సిటిజెన్ మెయింటెనెన్స్, ఆర్డిఓ ట్రిబనల్ విధివిధానాలు, జిల్లా కలెక్టర్ అప్పి లేట్ ట్రిబ్యునల్ కు సంబంధించిన సమాచారం పోస్టర్‌లో ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. కార్యక్రమంలో వికారాబాద్, తాండూర్ డిఎస్పిలు శ్రీనివాస్ రెడ్డి, బాలక్రిష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి

- రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతాం
- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- కుల్కచర్లలో పిఏసీఎస్ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతన్నల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం పిఏసిఎస్ కనకం మొగులయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చిందని గతంలో ఎన్నడూ లేనివిధంగా కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అనేక మందికి కోట్ల వరకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు 2లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. దేశంలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని చెప్పారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ... ఇప్పటివరకు బంగారంపై 1536 మందికి రూ 11కోట్ల 78లక్షలు, స్వల్పకాలిక అప్పులు 1095 మందికి 7కోట్ల 71 లక్షలు, దీర్ఘకాలిక అప్పులు 884 మందికి 24 కోట్ల 70లక్షలు, సేవింగ్ అకౌంట్స్ 938 మందికి 23లక్షల 77 వేలు, ఫిక్స్ డిపాజిట్ 143 మందికి 22 లక్షల 27 వేలు, స్వయం ఉపాధి కోసం 88 మందికి 15 లక్షల 52 వేలు, ఇప్పటివరకు సభ్యుల వాటాదనం 2 కోట్ల 88 లక్షలు పిఏసిఎస్ ద్వారా లబ్ధి పొందారన్నారు. రైతుల సహకారంతో ధాన్యం నిల్వల గిడ్డంగులు, రైస్ మిల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కోరారు. వార్షిక సంవత్సరంకు సంబంధించి నికర ఆదాయం 95 లక్షల 21 వేలు ఉందని చెప్పారు. అనంతరం డిసిసిబి డైరెక్టర్ గా ఎన్నికైన మొగులయ్యను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, సీఈవో బక్కారెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, సహకార సంఘం డైరెక్టర్ లు, పేద గ్రామాల పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



డిసిసిబి డైరెక్టర్‌గా ఎన్నికైన మొగులయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

## అటవీ శాఖ పనులను పర్యవేక్షించిన ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సి.సువర్ణ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న అటవీ శాఖ పనులను ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సి. సువర్ణ శనివారం సమీక్షించారు.పరిగి రేంజ్ లోని జాఫర్ పల్లి అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌ను సందర్శించి అందులో చేయవలసిన పనులను గురించి సూచనలు ఇచ్చారు. అనంతగిరిలోని ఎక్కువ టూరిజం అభివృద్ధి పనులను చూసి నగర వన యోజన కింద మరిన్ని అభివృద్ధి పనులను చేయాలని సూచించారు. కోటపల్లి రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ జ్ఞానేశ్వర్, ఎఫ్ఆర్ ఓ శ్యాం కుమార్, రేంజ్ ఆఫీసర్ రాజేందర్, ప్రతిమ,రేంజ్ ఆఫీసర్లు అరుణ సెక్షన్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- బోడుప్పల్ నగర మేయర్ అజయ్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ అజయ్ కుమార్ యాదవ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమౌతుందని బోడుప్పల్ నగర మేయర్ అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు శనివారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 1 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తూ అవసరమైన మేరకు పలు డివిజన్లలో కమ్యూనిటీ హాల్స్,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటి మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కమిషనర్ జి. రామలింగం,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 17వ డివిజన్ కార్పొరేటర్ పోగుల నర్సింహా రెడ్డి,కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, బూక్యా సుమన్ నాయక్, మున్సిపల్ అధికారులు,సిబ్బంది కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌ను అవమానిస్తే ఖభర్ధార్: టీఆర్‌యస్‌పై కాంగ్రెస్ ధ్వజం



మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28)తెలంగాణా రాష్ట్రలోనే అత్యున్నత పదవిని అలంకరిస్తున్న స్పీకర్ జి. ప్రసాద్ కుమార్‌పై టిఆర్‌యస్ వారు లేని పోని ఆరోపనలు చేస్తే ఊరుకునేది లేదనీ మర్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు.మర్పల్లి మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో వనివారము ఏర్పాటు చేసినవిలేఖర్ల సమావేశంలో బ్లాక్-2 అద్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు టిసురేశ్,నాయకులు రామేశ్వర్, రఫీ,ఫస్సీ, ఖలీమొద్దీన్, ఎం.సురేశ్, జి.మల్లేశ్‌యాదవ్,ఎసురేశ్, ప్రభాకర్, వైద్యనాథ్,తదితరులు మాట్లాడుతూ ఇటీవల కొందరు టిఆర్‌యస్ నాయకులు పని కట్టుకొని కాంగ్రెస్,పార్టీ పై,స్పీకర్ ప్రసాద్‌కుమార్ పైనా లేనిపోని ఆరోనలులు చేయడం విఛారకరచనీ వారు ఆగ్రహించారు.నియేజకస్థాయి అభివృద్ధి గురించి సెంట్రల్ మినిస్టర్లచే ఆయన చర్చలు జరుపుతుంటే ఎక్కడొ మృతదేహంతో రాజకీయం చేయడం సిగ్గు చేటనీ .హత్యానేరాలపై పోలీసువారు వారి పని వారు చేసుకు పోతారనీ అందులో ఈ టిఆర్‌యస్ వారికి ఎమీటి పని అని వారు ప్రశ్నించారు.హత్యానేరాలను వెనుకేసు కోవడం మెటిఆర్‌యస్ నాయుకుల పనీ అని వారు విమర్శించారు మర్పల్లి మండలంలో ఇటీవల ఓ గుర్తు తెలియన ఈమృతదేహం లభ్య కావడంతో పోలీసుసలు వారి కోనానా విఛారణ చేస్తే గుమ్మడికాయ దొంగ అంటే తామే భుజాలనుఎగరేయడం అంటే నేరం ఎక్కడుందొ సంధేహం లేదనే చెప్పాలనీ ఆ నేరాలను దాచుకోవడం కోసమే టిఆర్‌యస్ వారు పై స్తాయి నాయకులకు తప్పుడు సమాఛారం ఇచ్చారనీ వారు పేర్కోన్నారు.ఇకముందు ఎ వ్వరైనా కాంగ్రెస్ పార్టీ వారీని కానీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ గారినికానీ విమర్శిస్తే ఊరుకునేది లేదనీ వారు ఆగ్రహించారు.

**మాజీ జడ్పీటీసి మాభూములను లాక్కున్నాడు?**

మర్పల్లి మండల మాజీ జడ్పీటీసి మాభూములను అక్రమంగా బెదిరించి లాక్కున్నాడనీ మండలంలోని కొంశట్‌పల్లీ గ్రామానికి చెంఇదిన ఎర్రోళ్ళ అరుణాకుమారి ప్రభాకర్‌లువిలేఖర్లతో వాపోయారు దాయాదులతో మీకు ప్టాణహీని ఉందనీ ఎంతో కొంతకు అమ్ముకొండనీ మాకు ఉచిత సలహాఇచ్చి తనే కొంత డబ్బులు ఇచ్చి మాభూమిని లాక్కున్నాడనీ వారు వాపోయారు.2 ఎకరాల భూమిని కేవలం 35 లక్షలకేకొనుగోలు చేసి మాకు కొంత డబ్బు మాత్రమే ఇచ్చాడనీ మిగత డడ్డులు అడుగుతే తమ అనుచరులచే పోలీసులచే గతంలో బెదిరించాడనీ మాకు న్యాం చేయాలనీ భాదితులు పేర్కోన్నారు. మాకు జడ్పీటీసి మధూకర్ వారి అనుచరులచే ప్రాణహాని ఉందనీ మమ్మలను కాపాడాలనీ ప్రభాకర్ అరుణాకుమారీలు పోలీసులను వేడుకున్నారు.

# కరాటేతో ఆత్మవిశ్వాసం పెంపోందుతుంది

- జెకేఏ ఇండియా చీఫ్ షిహాన్ ఆనంద్ రత్న
- అతి పిన్ని వయస్సులోనే ఇంటర్నేషనల్ జపాన్ షోడాన్ బ్లాక్ బెల్ట్ సాధించిన గుగులోత్ నరిసింహా నాయక్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28) : కరాటేలో విద్యార్థుల నిత్య సాధనతో పాటు మంచి ప్రోత్సహం ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా చీఫ్ షిహాన్ ఆనంద్ రత్న, తెలంగాణ చీఫ్ రాపోలు సుదర్శన్, దయానంద్ కుమార్‌లు అన్నారు. జపాన్ కరాటే అసోసియే షన్ ఆఫ్ ఇండియా తెలంగాణ హంబో డోజో హైదరాబాద్ ఖానాపూర్‌లో ఇంటర్నె షనల్ బ్లాక్ బెల్ట్ ఎగ్జామ్ శుక్రవారం ఇండియా చీఫ్ షిహాన్ ఆనంద్ రత్న ఆధ్వర్యం లో జరిగింది. ఈ మేరకు ఆనంద్ రత్నతో పాటు తెలంగాణ చీఫ్ రాపోలు సుదర్శ న్, దయానంద్ కుమార్‌లు పాల్గొని విజేతలకు బెల్ట్‌లతో పాటు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్పోర్ట్స్ కరాటే అకాడమీ జిల్లా చీఫ్ గుగులోత్ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో పి. శ్రీని వాస్, ఎం.సాయి కిరణ్, గుగులోత్ నరిసింహా నాయక్‌లు పాల్గొని విజయం సాధించారు. జిల్లా నుండి మొట్టమొదటి సారిగా ఇంటర్నేషనల్ జపాన్ కరాటే అసోసియేషన్ షోడాన్ బ్లాక్ బెల్ట్ సాధించిన 12 సంవత్సరాల అతి పిన్న వయస్సులో జిల్లా చీఫ్ గుగులోత్ గోవింద్ నాయక్ కుమారుడు గుగులోత్ నరసింహా నాయక్ విజేతగా నిలవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు తము ఎంచుకున్న రంగంలో నిత్య సాధన చేసినప్పుడే విజయాలు సొంత మైతాయని గుర్తు చేశారు. 2025 జనవరిలో గచ్చిబౌలిలో జరుగు జేకేఏ ఇంట ర్నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొనే లక్ష్యంతో నరసింహ నాయక్ కఠోర శిక్షణ పొందుతున్నట్లు మాస్టర్ గోవింద్ నాయక్ తెలిపారు. కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులో ఆత్మవిశ్వాసనం పెంపోంతుందని అన్నారు.



# విప్లవ వీరుడు భగత్ సింగ్

- ఘనంగా 117వ జయంతి వేడుకలు
- సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్




మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28): విప్లవ వీరుడు భగత్ సింగ్ అని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ అన్నారు.ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీలో రచ్చ కిషన్ ఆధ్వర్యం లో భగత్ సింగ్ 117వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు. ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచి, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చిన మహా విప్లవ వీరుడని కొనియాడారు. భారత్‌లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను జన్మించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సి.హెచ్ మాధవి, బికేఎంయు మండల కార్యదర్శి మహాలక్ష్మి, రైతు సంఘం మండల కార్యదర్శి మాచర్ల కనకయ్య, అధ్యక్షులు ఉప్పల కొమురయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి నాగరాజు, ఇస్తారి, బొందయ్య, పి ఆండాలు, నర్సమ్మ, జయమ్మ, ఆర్టీసీ కార్మికులు భాస్కర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లాస్థాయి యువజన మరియు క్రీడోత్సవాలు

## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. బీ జిల్లాస్థాయి యువజన మరియు క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం రోజున స్థానిక అవుట్డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాల్లో అదనపు కలెక్టర్ పాల్గొనిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంల జిల్లా స్థాయి యువజనోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు (08) జిల్లాలో గల యువత పెద్ద ఎత్తున పాల్గొనిక్రీడలలో పాల్గొన్నారు అని చెప్పారు. వివిధ సాంస్కృతిక పోటీలను ప్రదర్శించడం జరిగిందని వివరించారు. వివిద వేషదారణంలో పాల్గొని డ్యాన్సులు, పాటలలో అలరించాయని చెప్పారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని క్రీడలు మానసిక శారీరక వ్యక్తిగత ఆరోగ్యానికి దోహదం చేస్తాయని ప్రతి వ్యక్తి దైనందిక జీవితంలో క్రీడలను అలవర్చుకుని తన ఆరోగ్య రక్షణ పై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గని గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు




బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలో ఏఐవైఫ్ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తిని,దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏఐవైఫ్ మండలాధ్యక్షుడు దొంతరవేని మహేష్,బోనగిరి శ్రవణ్,అనిల్,చరణ్,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది

## –ఉమెన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ నోముల సంపత్ గౌడ్




బెజ్జంకి,సూర్యన్యూస్: దేశ భవిష్యత్తు అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందని గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నివారణలో అందరూ భాగస్వాములు కావాలని ఉమెన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ నోముల సంపత్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా ఉమెన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ నోముల సంపత్ గౌడ్ హాజరై మాట్లాడారు. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని,ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పాలకుద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని సంపత్ గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి,ఉమెన్ వింగ్ రాష్ట్ర చైర్మన్ రాజేశ్వరి,జిల్లా చైర్మన్ నీరజ,పాఠశాల కరస్పాండెంట్ బోనాల పద్మ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు,

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు మరో మూడు నెలల పాటు పొడిగింపు

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి. : ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు మరో మూడు నెలలు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 అక్టోబర్ 01 నుండి 2024 డిసెంబర్ 31 వరకు ఈ పొడిగింపు అమల్లో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులు తమ కార్డులను పునరుద్ధరించుకోవడానికి జిల్లా పౌరసంబంధాల అధికారి (డిపిఆర్ఓ) కార్యాలయాన్ని సంప్రదించవలసి ఉంటుంది. ఈ ప్రక్రియ ఈ నెల 30 నుండి ప్రారంభమవుతుందని, జర్నలిస్టులు, సమయానికి సంబంధిత కార్యాలయాన్ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# అన్ని వార్డులలో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం

## మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజాబాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని 13వ వార్డులో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ నిధులు 50 లక్షల వ్యయంతో వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ మంగతాయారు, వార్డు కౌన్సిలర్ వి.వేణు పాల్ రెడ్డి, ఏఈ కిష్టయ్య, కాంట్రాక్టర్, స్థానికులు పాల్గొన్నారు.



# ప్రపంచ హృదయ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించిన డాక్టర్లు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురంఓకే పనిషియా మెరీడియన్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా హృదయ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేయడం జరిగింది. బీరంగూడ కమాన్ నుంచి కృష్ణారెడ్డిపేట విశాల్ మార్ట్ వరకు ర్యాలీ చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్న డాక్టర్స్ డాక్టర్ సురేష్ రెడ్డి చైర్మన్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ సైలకర్ రెడ్డి మెడికల్ డైరెక్టర్, డాక్టర్ నాగ చైతన్య చీఫ్ కార్డియాలజిస్ట్, డాక్టర్ అరవింద్ చీఫ్ కన్సల్టెంట్, డాక్టర్ శరత్ చంద్ర మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని లోని బసవ కళ్యాణ మండపంలో శనివారం తున్నూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడుపతి రత్నమ్మ బసవరాజ్ ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు వివిధ గ్రామాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు మరియు రమేష్ చౌహాన్ శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

నారాయణఖేడ్ మేజర్ న్యూస్

# ఉచిత దంత పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## స్టార్ కిడ్స్ ప్రి స్కూల్ యజమాన్యం

గుమ్మడిదల మేజర్ న్యూస్:ఉచిత దంత పరీక్షల సేవ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని స్టార్ కిడ్స్ ప్రి స్కూల్ యజమాన్యం తెలిపారు. ఆదివారం రోజు ఉదయం అన్నారం లోని స్టార్ కిడ్స్ ప్రి స్కూల్ ఆవరణలో ఇండో అమెరికన్ దంత వైద్యశాల (ఆసుపత్రి) ఆధ్వర్యంలో ఈ ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు.

